# మిత్రులు ఆశ్చర్యపోయారు

# నా కొత్త మార్పుకు....

★ వింత రామకృష్ణారెడ్డి. ★

బెజవాడ హిగిన్ బాతమ్స్‌లో నాలుగు మేగజీన్సు కొని బందరువెళ్ళే ట్రయినువద్దకువచ్చాను సెకెండుక్లాసు పెట్టె ఎక్కబోయాను- ఆ పెట్టెలో నలుగురు మగవాళ్ళు, ఒక స్త్రీ వున్నారు- నా దృష్టి ఆ స్త్రీ మీదకు పోయింది- ఆమె ...ర్మల! చటుక్కున ఆగిపోయాను- ఎక్కాలో ...ద్దో అని కొంచెముసేపు ఆలోచించాను

హైస్కూలు జీవితము ఒక్కసారి సినిమారీలు ...గ నాముందుతిరిగింది- ఇంకా పాతబడలేదు ... విషయము- ఇంకా కొత్తగానే నాకళ్ళెదుట ...నిపిస్తుంది- స్కూలుఫైనల్ చదువుతున్నాము ...ర్మల నేను ఒకే సెక్షను-

నిర్మల ఆ సంవత్సరమే హైస్కూలులో చేరింది- ఆమె అపరూప లావణ్యమునన్ను ఆకర్షించింది- ఆమె వయ్యారపు నడక, వెన్నెలాలుకు ...రునవ్వు, చంచల నేత్రాలు నన్ను చలింపజేసి ...ాయి- నే నామెను ప్రేమించాను-

నాలో నిద్రాణమైయున్న కవితాశక్తిని ఆమె సౌందర్యం మేల్కొలిపినది- నన్ను ఒక కవిని చేసింది- కలము కాగితము మీదపెట్టాను- నా హృదయము విప్పాను- నిర్మలకు ప్రేమ లేఖ వ్రాశాను, ఒక రాత్రంతా మేల్కొని-

రచనా కౌశల్యముచూస్తే నాకే ఆశ్చర్యమే...సింది- నేనంతగొప్పగా వ్రాయగలనని ఎప్పుడూ ...నుకోలేదు-

నిర్మలకొవుత్తర మిచ్చాను- తప్పక నిర్మల నా ప్రేమను అంగీకరిస్తుందనుకొన్నాను- రెండవ రోజున మాహెడ్‌మాస్టరు దగ్గరనుండి పిలుపు వచ్చింది- అక్కడ నిర్మలవుంది- నేను నాకళ్ళను నమ్మలేక పోయాను-

ఈ లెటరు వ్రాసింది నువ్వేనా? గర్జించాడు హెడ్‌మాస్టరు-

అవును నేనే! అన్నాను-

నీవు చేసినపని తప్పేనా? తిరిగి ప్రశ్నించాడు హెడ్‌మాస్టరు- తప్పనుకోను అని చెప్పి నిర్మల వైపుకు తిరిగాను- ఏదో వెర్రి ఆవేశము నన్నావరించింది-

నిర్మలా! నీవుచెప్పు నేను చేసిన పని తప్పా? హృదయంలోవున్న కోర్కెను తెలపటముతప్పా? లోపలి కోర్కెలతో కుళ్ళి పోవటము మంచి పనా? నిర్మలా మా విశాల హృదయాలు లోపలి కోర్కెలతో కుళ్ళి పోలేము- అని అన్నాను-

నిర్మల మాట్లాడలేదు- కళ్ళవెంట నీళ్ళు కార్చింది- వంచినతల ఎత్తలేదు-

నిర్మలా! నా ప్రేమను నీవు నిరాకరించినా సంతోషించే వాడిని- కాని నీవీ పని చేస్తావని నే ననుకోలేదు- అన్నాను-

నిర్మల ఇంకా అక్కడ నిలబడలేకపోయింది గబగబా బయటకు పోయింది- నిర్మల వెళ్ళిపోయిన దిక్కుకు వెర్రిగా చూస్తున్నాను- ప్రక్కన హెడ్‌మాస్టరు వున్నాడన్న సంగతే మరచిపోయాను-

హెడ్‌మాష్టరు గద్దించాడు ఆపవోయి! నీ లెక్చరు- నీవు చేసిన పనితప్పే! ముమ్మాటికి తప్పే! నిన్ను స్కూలునుంచి పదిహేను రోజులు డిస్‌మిస్ చేస్తున్నాను- పది రూపాయలు ఫైన్ వేస్తున్నాను-

నేను మా రూముకి వచ్చాను- తరువాత నిర్మల ప్రేమైక చూపులు నా మీద కనిపించి నప్పుడల్లా బరిపేధికొని ఎవ్వడు మాట్లాడించలేదు-

ఆ సంవత్సరము గడిచింది- ఇద్దరము కాలేజి చదువులకు పోయాము- కాని నాటి ఆ విషయం నాకింకా కొత్తగానే వున్నది నిర్మలకు వ్రాసిన ప్రేమలేఖ ఇంకా నా ఫైలులో వుంది అది నా ప్రథమ రచన అని చెప్పుకోటానికి గర్విస్తున్నాను •నాలో కవితా శక్తిని లేపిన నిర్మలను మరువలేను

నాటి నుంచి నా హృదయములో శాశ్వత ముద్రవేచిన నిర్మలకోసము తపించాను ఆమె దర్శనం కోసము తపస్సుచేశాను నా హృదయ వేదన పత్రికలద్వారా వెలబుచ్చాను వెలిబుచ్చుతున్నాను

ఎక్కడ రామూ! ఆలోచిస్తున్నావేమిటి? అన్న నిర్మల ప్రేమవాక్కులు నా ధైలమూను భగ్నం చేసినాయి నిర్మలా! అన్నాను ఆశ్చర్యాన్ని అభినయిస్తూ

కూర్చో, అని చోటిచ్చిటు చూపించింది ప్రక్కన

నన్ను మర్చి పోయావా? అని నిర్మల నోటి నుంచి వచ్చినాయి మాటలు

నిన్నా నిర్మలా మర్చిపోయేది ఈ ప్రపంచంలో దేన్నైనా మర్చిపోతానేమోగాని, నిన్ను మర్చిపోలేను నిన్ను చూస్తుంటే నాకు మన హైస్కూలు జీవితము గుర్తుకొస్తుంది

వెనుకటి సంగతులకేమిగాని ఎక్కడచదువుతున్నావు

భీమవరము నీవు? అడిగాను

మసులా

కుశల ప్రశ్నలయిపోయిన తరువాత నాదగ్గర మ్యాగజీనొకటిచ్చి ఇదిగో నా కథనుచూడు అన్నాను

నీ కథలు చదువుతునే వున్నాను అంటూ ఆ కథ చదివింది ఇంతలో రైలు కదిలింది ఆమె చదువుతుంది ఆమె సౌందర్యాన్ని తిలకిస్తూ నన్ను నేను మరచి పోయాను

ఇంతలో చదవటము పూర్తిచేసి ఒక విశ్వాసము విడిచింది

ఎలావుంది? అన్నాను

బాగానేవుంది విధిలేక చెప్పినట్లు చెప్పింది

'నీ హృదయంలో నుంచేనట్లులేవు ఆమాటలు' అన్నాను

ఇంతలో రైలు ఒకస్టేషనులో ఆగింది

'అవును నిజమే, అటుచూడు, రామూ! అన్నది.

గౌరవ కుటుంబాలనుండి వచ్చిన నలుగురు పెద్దమనుష్యులను పదిమంది పోలీసులు వెంటబెట్టుకొని రైలుఎక్కారు అందులో ఇద్దరికి బాగా గాయాలు తగిలినవి

'వారుచేసిన నేరమేమిటో తెలుసా? ఇతరుల కోసము తమరక్తాన్ని చెమటగామార్చి అర్థాకలితో అలమటించే అమాయకులలో చైతన్యము తీసుకురావటము!"

ఏమిటో నాకు తెలియని సంగతులు తెలుస్తున్నట్లున్నాయి మా రైలు కదిలింది

'చూడు అటు రామూ!" అన్నది తిరిగి ఎర్రనగ్గిలో లోతుకుపోయిన కడుపులతో, కర్రచేతులు కాళ్లతో పనిచేస్తున్నారు

నాహృదయము ద్రవించింది నిర్మల ఒక అపూర్వమైన స్త్రీలాగా, ఒక దివ్యమూర్తిలాగ

కనిపించింది 'రామూ! నీవు స్వార్థపరుడివి' అనల్ల నిర్మల వాక్యాలు నా హృదయ కవాటాలను ఛేదించినాయి

గంభీరవదనముతో నిర్మల అన్నది

'రామూ! నీహృదయము విశాలమైనది కాదు నీవు కళ్ళతో చూడటములేదు నీచుట్టూ రోజూ జరిగే విషయాలు చూడకుండా కళ్లు మూసికొని, నీ హృదయములో ఏవో పిచ్చివి కల్పించుకొని అక్షరాలలాగా మార్చుతున్నావు

'దానిద్వారా నీవు ప్రపంచాన్ని మోసము చేస్తున్నావు నిన్ను నీవు మోసంచేసుకుంటున్నావు

'అనుగో విప్లవాగ్నులు ఆకాశాన్నంటు తున్నాయి ఆకలిమంటలు ఏకమై ఒకేగొంతులో అరుస్తున్నారు మేధావులు దీవిస్తున్నారు, కవులు వారికి సమరగీతికలు వ్రాసి, వారినిగూర్చి గొంతెత్తి పాడుతున్నారు, కళాకారులు వారి కోరికలను చిత్రిస్తున్నారు

'రామూ! నీవో! కళ్ళుమూసుకున్నావు ఏ మాత్రము కళ్ళున్నా నీకు కనిపిస్తాయి!'

నా నేత్రాలు అశ్రుపూరితమైనాయి నిర్మల ఉద్రేకముతో ఉడికిపోతున్నవి కళ్లు ఎఱ్ఱబడ్డాయి నాకళ్ళు తెరచుకొన్నాయి

'నిర్మలా! నాకళ్ళు తెరిపించావు నాకు ప్రపంచాన్ని చూపెట్టావు నేను వాళ్ళగొంతులో కలుపుతాను. పీడిత తాడిత సమరవాహినిలో నేనొక బిందువు నౌతాను, అవిప్లవాగ్నిలో నేనొక కణము నౌతాను' అన్నాను

ఇంతలో గుడివాడ వచ్చింది రైలు ఆగింది

"రామూ! నేను చెప్పినమాటలు నిన్నుమార్చ గలిగితే నేను ధన్యను నేనెప్పటికైనా నీ దాననే నీ మొదటికథ నాకు పంపిస్తావుకదూ!" అన్నది ముద్దుగా

"నిర్మలా తప్పక పంపిస్తాను శెలవు ఇక" అని దిగాను

నేను మారిపోయాను నాకూ నేనే కొత్తగా వున్నాను నాదృష్టి మారింది

నిర్మల ఉపదేశానంతరము నా ప్రథమ కథ ఒక మ్యాగజీనులో పబ్లిష్అయింది నిర్మల అభినందిస్తూ వ్రాసిందొక లేఖ మిత్రులు ఆశ్చర్యపోయారు నాలోకల్గిన ఈ కొత్తమార్పుకు

★

